క్లుప్తంగా

నేడు అన్న సమారాధన

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక రామచంద్ర రావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత నెల 29 నుంచి ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహించిన శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆలయంలో మహాన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు దేవస్థానం ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ తోలేటి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి ఆంద్ర రవి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు అన్నసమారాధన ప్రారంభమౌతుందని, భక్తులంతా పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించాలని ఆయన కోరారు.

దొండపాడులో కల్వర్ట్‌ల నిర్మాణం పూర్తి



దొండపాడులో నిర్మించిన కల్వర్ట్

ఏలూరు రూరల్: స్థానిక దొండపాడులో కల్వర్ట్‌ల నిర్మాణం పూర్తయింది. ప్రజల కోరిక మేరకు కొద్దిరోజుల క్రితం అధికారులు నాలుగు కల్వర్టులు నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ పాలకవర్గం తూరలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుచేసింది. ఈ వ్యవస్థ సరిగ్గా పని చేయకపోవడంతో మురుగునీరు పారుదల అస్తవ్యస్తంగా మారింది. ఇళ్లలోని వాడకం నీరు లోతట్టు ప్రాంతాల్లో నిలిచిపోయేది. ఈ సమస్య పరిష్కారానికి కల్వర్టల నిర్మించాలని స్థానికులు అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో కల్వర్ట్‌లను నిర్మించారు. మురుగునీరు పారుదల సక్రమంగా సాగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.40 లక్షలతో మోడల్ సచివాలయ నిర్మాణం

దెందులూరు: మండలంలోని చల్లచింతలపూడిలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషితో మంజూరైన రూ. 40 లక్షల నిధులతో మోడల్ సచివాలయ నిర్మాణం పూర్తయిందని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ బయ్యగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ అన్నారు. శుక్రవారం చల్లచింతలపూడిలో పూర్తి సౌకర్యాలతో అత్యంత ఆకర్షణీయంగా రూపుదిద్దుకున్న మోడల్ సచివాలయాన్ని నాని, శ్రీమన్నారాయణ, పంచాయతీ రాజ్ ఏఈ చౌదరి, గ్రామ కార్యదర్శి వాసు పరిశీలించారు. మోడల్ సచివాలయ నిర్మాణానికి విశేష కృషి చేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు కామిరెడ్డి బాలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర కోఆర్డినేటర్ పుత్తా ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రతాప్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యేలు



సమావేశానికి హాజరైన పార్టీ మండల ఇన్‌చార్జీలు

ఏలూరు టౌన్: ప్రజలకు అత్యుత్తమ రీతిలో సంక్షేమ పాలనను అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా రాబోయే ఎన్నికల్లో విజయానికి సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ జోన్-2 సచివాలయాల కోఆర్డినేటర్ పుత్తా ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏలూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మండలాల కొత్త ఇన్‌చార్జీలు, సచివాలయాల కన్వీనర్లతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లాలోని దెందులూరు, ఉంగుటూరు, కైకలూరు, చింతలపూడి ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్య చౌదరి, పుప్పాల వాసుబాబు, దూలం నాగేశ్వరరావు, ఉన్నమట్ల ఎలీజా, పార్టీ నేతలు పాతపాటి సర్రాజు, నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే సచివాలయాల కన్వీనర్లను నియమించామన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన అనంతరం అవినీతి, అక్రమాలకు తావులేకుండా, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిందని తెలిపారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన చేరువచేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ.. ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి నూతన విధానాన్ని అమల్లోకి తెస్తున్నారని చెప్పారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ద్వారా నేరుగా ప్రతి ఇంటిలోని సమస్యను పరిష్కరించే అవకాశం ఏర్పడిందన్నారు. అందిరకీ మంచి చేయాలనే తపనతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో ఉన్నారని చెప్పారు.

ఎస్‌డబ్ల్యూఎం షెడ్ల నిర్మాణంపై దృష్టి

ఏలూరు రూరల్: ఏలూరు మండలం శాలీడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ షెడ్ల అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టారు. ఇప్పటికే 11 గ్రామాల్లో షెడ్లు నిర్మాణం పూర్తి చేశారు. శ్రీపర్రు, కోమటిలంక గ్రామాల్లో నిలిచిన షెడ్లు పనులు కొనసాగుతున్నాయి. షెడ్డు విస్తీర్ణం బట్టి అధికారులు ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం నుంచి రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నారు. ఎంపీడీఓ బి ప్రణవి, ఈఓపీఆర్డీ ఎం.సరళకుమారి వారానికి ఒక షెడ్డు పరిశీలిస్తున్నారు. గ్రామంలో పారిశుధ్యం సిబ్బంది సేకరించిన చెత్తను షెడ్డుకు తరలించాలని కార్యదర్శులకు సూచిస్తున్నారు. ఇక్కడ తడి, పొడి చెత్త వేరు చేయాలంటున్నారు. తడిచెత్తను షెడ్డులో ఉంచి వానపాముల ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచిస్తున్నారు. దీని వల్ల గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడడంతో పాటు రసాయన ఎరువుల వినయోగం తగ్గుతుందని చెబుతున్నారు.

రక్తదానం ప్రాణదానమే



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ



రక్తదానం చేస్తున్న ట్రాఫిక్ పోలీస్ అధికారి

ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

ఏలూరు టౌన్: నేటి ఆధునిక సమాజంలో ప్రజలపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రతి ఒక్కరూ సాటి వారికి సహాయం చేసేందుకు ముందుకు రావాలని, రోడ్డు ప్రమాదాలు, ఇతర అనారోగ్య పరిస్థితుల్లో రక్తదానం చేయటం ప్రాణ దానం చేయటమేనని ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. 34వ రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఏలూరు అమీనాపేటలోని సురేష్‌చంద్ర బహుగుణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రోగి లేదా క్షతగాత్రునికి రక్తాన్ని దానం చేయటం ప్రాణాన్ని దానం చేయటమే అన్నారు. ప్రపంచంలో ఎవరూ తయారు చేయలేని మనిషికి జీవమైన రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేరని, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రవాణా శాఖ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జయరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా యువత మృతువ్యాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా దేశంలో 80 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులను, బాధ్యతలను గుర్తించి అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపటం మానుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లకు రహదారి భద్రతపై, ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. వారంతా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రవాణాశాఖ ఏలూరు కె.శ్రీహరి, ఏలూరు ఇన్‌చార్జి డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు, ఎస్‌బీ సీఐ వి.రవికుమార్, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.స్వామి, జి.ప్రసాద్, వైఎస్‌వీ కల్యాణి, ఏలూరు ట్రాఫిక్ సీఐ దుర్గాప్రసాద్, ఆర్‌ఐలు కృష్ణంరాజు, ఎం.రాజా, ట్రాఫిక్ ఎస్సై శ్రీధర్, ఆర్‌టీఓ ఏఓ ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

అభివృద్ధికే కొల్లేరు వాసుల మద్దతు



ఎమ్మెల్యే కొఠారుకు మద్దతు ప్రకటించిన పెదయాగనమిల్లి గ్రామ పెద్ద పుట్టుస్వామి

ఏలూరు రూరల్: దెందులూరు నియోజకవర్గం ఏలూరు మండలం కొల్లేరు గ్రామాల ప్రజలు, పెద్దలు అభివృద్ధికి పట్టం కడుతున్నారు. కొల్లేరు గ్రామాల్లో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటామని కట్టుబాటు ప్రకటించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పెదయాగనమిల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద పుట్టుస్వామి మాట్లాడుతూ గతంలో తాగునీటి కోసం గొంతెండిన పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఇప్పుడు లక్షల రూపాయలతో ప్రభుత్వం ఇంటింటికీ కుళాయి వేసిందన్నారు. 60 లక్షలతో సీసీ రోడ్లు, రూ.56 లక్షలతో సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మిస్తోందన్నారు. 380 ఓట్లు ఉన్న గ్రామంలో 91 మందికి నెలనెలా రూ.2,37 లక్షలు పింఛన్ అందిస్తోందని తెలిపారు. 41 మందికి అమ్మఒడి, ఏడుగురురికి జగనన్న విద్యాదీవెన, నలుగురికి వైఎస్సార్ కాపునేస్తం, మరో ఏడుగురు టైలర్స్, నాయీబ్రాహ్మణులు, రజకులకు రూ.10 వేలు చొప్పున ఉపకారం వస్తోందని, ఇంత గొప్పగా ఏ ప్రభుత్వం చేసింది లేదని అన్నారు. ప్రజల చప్పట్ల మధ్య కొఠారు అబ్బయ్య చౌదరికీ మద్దతు ప్రకటించారు.

నేడు క్రాస్ కంట్రీ పోటీలు

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యాకళాశాలలో శనివారం క్రాస్‌కంట్రీ పోటీలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా, టోర్నమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ పీడీకేడీ ప్రసాద్ తెలిపారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషులు, మహిళలు అండర్-14, -19 విభాగాల్లో పాల్గొనే క్రీడాకారులను ఈ పోటీల ద్వారా ఎంపిక చేస్తామన్నారు.

వేదంలో గోమాత ఒక భాగం



వేదపాఠశాలలో మాట్లాడుతున్న కమలానంద సరస్వతి స్వామీజీ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వేదంలో గోమాత ఒక భాగమని, గోమాతను సేవించమని వేదం చెబుతోందని గన్నవరం భువనేశ్వరి పీఠం ప్రతినిధి కమలానంద సరస్వతి స్వామి అన్నారు. నగరంలోని సంస్కృత వేద పాఠశాలలో గోవులను అనుమతించని నేపథ్యంలో శుక్రవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలయంలో ధ్వజ స్తంభం లేకపోతే ఎలా పరిపూర్ణం కాదో వేదపాఠశాలలో గోవు లేకపోతే అలాగే పరిపూర్ణం కాదని అన్నారు. వేదం అన్నా, వేదపాఠశాల అన్నా అవగాహన ఉన్న కార్య నిర్వహణాధికారినే ఇక్కడ ఈఓగా నియమించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న ఈఓకు ఇక్కడ పనిచేయడానికి అర్హత లేదని, అధికారులు తక్షణం చర్యలు తీసుకోకపోతే ఇది రాష్ట్ర వ్యాప్త అంశంగా మారుతుందని అన్నారు. మతంతోటి, ధర్మంతోటి ఆచారంతోటి, శాస్త్రంతోటి అవమానకరంగా ప్రవర్తిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

వేగంగా తమ్మిలేరు వాల్ నిర్మాణ పనులు



హనుమాన్‌నగర్ వద్ద చేపట్టిన రివిట్‌మెంట్ పనులు



వైఎస్సార్ కాలనీ వద్ద నిర్మించిన రివెట్‌మెంట్

ఏలూరు రూరల్ : ఏలూరులో చేపట్టిన తమ్మిలేరు రివెట్‌మెంట్ వాల్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పడమట లాకులకు దిగువన హనుమాన్ నగర్ పరిసరాల్లో పనులు చేస్తున్నారు. ప్రొక్లెయిన్లు, బుల్‌డోజర్లు ఉపయోగించి సిమెంట్, ఐరన్‌తో వాల్ నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతంలో తమ్మిలేరు గట్టు పెద్ద ఎత్తున కోతకు గురికావడంతో పనులు మరింత జటిలంగా మారాయి. సుమారు రూ.80 కోట్లతో చేపట్టిన ఈ పనులు దాదాపు 70 శాతం పూర్తి అయినట్టు తెలుస్తోంది. ఇప్పటికే తమ్మిలేరు ఎగువ ప్రాంతమైన చొదిమెళ్ల ఎఫ్‌సీఐ గూడౌన్ నుంచి అశోక్ నగర్ బ్రిడ్జి పరిసరాలతో పాటు అమీనాపేట, విద్యానగర్, తూర్పు వీధి వరకు పనులు పూర్తి చేశారు. ఈ పనులు పూర్తయితే ఏటా వచ్చే వరదనీరు ఏలూరు నగరంలోనికి చేరకుండా పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న సత్యవాడ దుర్గా ప్రసాద్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాష్ట్రంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు సత్యవాడ దుర్గా ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్ రెడ్డిని శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు వివరాలను ఏలూరులో పత్రికలకు విడుదల చేశారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేసేందుకు కార్పొరేషన్‌కు వెంటనే నిధులు మంజూరు చేయాలని, ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ క్రెడిట్ సొసైటీకి చైర్మన్‌ను నియమించాలని కోరామని తెలిపారు. మహిళలకు అందించే చేయూత పథకం వయోపరిమితి సడలించాలని, మరిన్ని సమస్యలను జవహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. బ్రాహ్మణుల సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామని జవహర్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు



సమావేశంలో టూటౌన్ సీఐ చంద్రశేఖర్, చిత్రంలో ఎస్సై ప్రసాద్

ఏలూరు టౌన్: నేరాలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఏలూరు టూటౌన్ సీఐ పి.చంద్రశేఖర్ హెచ్చరించారు. ఏలూరు టూటౌన్ స్టేషన్‌లో శుక్రవారం తమ పరిధిలోని లాడ్జి నిర్వాహకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. టూటౌన్ పరిధిలోని లాడ్జిల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. లాడ్జిల యాజమాన్యాలు, నిర్వాహకులు నేరాలను, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు నిబంధనలు పాటించాలని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. లాడ్జిల్లో రూమ్‌లు తీసుకునేందుకు ఎవరు వచ్చినా విధిగా గుర్తింపు పత్రాలు తీసుకోవాలని, అనుమానం వస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. నిత్యం లాడ్జిల్లో రూమ్ సౌకర్యం పొందుతున్న వ్యక్తుల వివరాలు ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలను నిలిపివేయాలని అన్నారు. సమావేశంలో టూటౌన్ ఎస్సై ప్రసాద్ ఉన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	16	చిక్కుడు కాయలు	52
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	50
వంకాయలు (తెలుపు)	30	ములక్కాడలు	10-15
బెండకాయలు	44	కంద	38
పచ్చిమిర్చి	32	బీట్‌రూట్	36
కాకర కాయలు	26-30	కీరా దోస	44
బీరకాయలు	44	ఫ్రెంచ్‌బీన్స్	70
బీరకాయలు (పందిరి)	54	అల్లం	68
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	40	పాలకూర	10
దొండకాయలు	40	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	08
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	24-40	బఠాణి	70
ఆనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	66
పొట్లకాయ(1)	20	చిలకదదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	06
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	29
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	36

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	06
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	01
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	00
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	05
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	00
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	11
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	28
ఏలూరు -తిరుపతి	16.00	4830	31
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	00
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	00
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	98515	32
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.10	98503	32

అర్హులందరికీ సొంతిల్లు ప్రభుత్వ లక్ష్యం

పెదవేగి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సొంతిల్లు అందించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని హౌసింగ్ ఎండీ లక్ష్మీషా చెప్పారు. పెదవేగి మండలం విజయరాయి, నడిపల్లి, పెదవేగి గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న జగనన్న లే అవుట్‌లోని గృహాలను లక్ష్మీషా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సొంతిల్లు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట హౌసింగ్ పీడీ, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ రాజ్‌మనోజ్, వీఆర్‌ఓలు, సిబ్బంది ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- సోమవరప్పాడులో గడపగడపకు మన ప్రభుత్వం



సోమవరప్పాడులో ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం సోమవరప్పాడు ఆర్‌టీసీ కాలనీలో పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల వైస్ ప్రెసిడెంట్ వేమూరి జితేంద్ర, సర్పంచ్ సరిగే నాగరాజు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి నిర్వహించారు. ప్రతి ఇంటికీ ఎమ్మెల్యే వెళ్లి మూడున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు ఆయన వివరించారు. ఏ పథకానికి ఎంత నగదు మంజూరైంది వంటి వివరాలను కుటుంబ సభ్యులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్ ఏర్పాటు, విద్యుత్ స్థంభాల ఏర్పాటు, రేషన్‌కార్డుల్లో పేర్లు తొలగించడం, ఇంటి స్థలం మంజూరు, ఇంటి రుణం, స్వయం ఉపాధి, రోడ్డు నిర్మాణం, ఆలయం నిర్మాణం తదితర సమస్యలు స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలను ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందితో నమోదు చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలన్నది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హుల గుర్తింపు, ఆన్‌లైన్ ప్రక్రియలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తొత్తడి వేదకుమారి, సొసైటీ అధ్యక్షుడు నల్లూరి వెంకట్రామయ్య (బాబి), కొలుసు గణపతిరావు, పాకలపాటి శ్రీనివాసరావు, సర్పంచులు బోదుల స్వరూప్ ఉన్నారు.